## వైయస్సార్ సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



వివరాలు 05లో..

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 04, సెప్టెంబర్ 2024 పేజీలు: 04

# బాబోయ్.. ఆ అధికారి అంటే హడల్

## ముడుపులు ఇవ్వకుంటే మిల్లర్లలపై ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగం



- జిల్లాకు వచ్చిన కొద్ది రోజుల్లోనే అరకోటికి పైగా ముడుపులు దండుకున్నట్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదు
- గడువు తీరక ముందే ఆర్ఆర్ యాక్ట్ అమలుపై అనుమానాలెన్నో..?

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్ జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):**

వనపర్తి జిల్లాలో రైస్ మిల్లర్లు ఆ అధికారి పేరు వింటేనే హడలెత్తిపోతున్నారు. గతంలో ప్రభుత్వం రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని సెప్టెంబర్ 27 వరకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో రైస్ మిల్లర్లు కిందా మీదా పడుతూ గడువు లోగా ధాన్యాన్ని మర పట్టించి సీఎంఆర్ లేదా ఎఫ్ సీఐకి అప్పగించేందుకు శత విధాల ప్రయత్ని మిగతా 5లో..

# శ్రీశైలం డ్యాం 10గేట్లు ఎత్తివేత

## ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద పెరిగే అవకాశం?



- శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన ఘాట్ మలుపుల వద్ద రోడ్లపై కొండ చరియలు విరిగి పడుతున్న వైనం

- కిలోమీటర్ల కొద్దీ భారీ ట్రాఫిక్ జామ్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,(నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 2:**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుండి నీటి ఉధృతి పెరగడం పట్ల శ్రీశైలం డ్యాంకు భారీగా వరద నీళ్లు వచ్చి చేరుతుండడంతో శ్రీశైలం డ్యాం ఒక్కసారిగా నిండుకుండలా మారింది. గత మూడు రోజుల నుండి కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలా వ్యాప్తంగా ఏడ తెరిపిలేని భారీ వర్షాలకు శ్రీశైలం డ్యాం స్థాయి మట్టం మరింత పెరగడంతో గేట్లను ఎత్తివేయడం జరిగింది. శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన ఘాట్ మలుపుల వద్ద కొండ చరియలు మిగతా 5లో..



5 లో

# వరద వేళ బురద రాజకీయం వద్దు

– సూర్యాపేట జిల్లా సమీక్ష సమావేశంలో సీ.ఎం

# గంగమ్మ పరవళ్లతో చెరువులకు జలకళ





-మర్రికుంట చెరువులో గంగమ్మ తల్లికి పూజలు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గంగమ్మ పరవళ్లతో చెరువులకు జలకళ సంతరించుకుంటోందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మర్రికుంట చెరువులో పూలు చల్లి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. నాడు శిథిలావస్థలో ఉండి అన్యాక్రాంతమైన చెరువులకు మరమ్మతులు చేయడంతో చెరువులు నుండి కళకళలాడుతున్నాయని తెలిపారు. చెరువు కట్టపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని చెప్పారు. చెరువు పునరుద్ధరణతో దిగువ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా కృషి చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గట్టు యాదవ్ నందిమల్ల అశోక్ మాణిక్యం రఘువర్ధన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సంపత్ కుమార్ రెడ్డి మాధవరెడ్డి కురుమూర్తి ఏర్పుల తిరుపతయ్య చిట్యాల రాము దేవర్ల నరసింహ మర్రికుంట శ్రీను నాగేంద్రం బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ అశ్విని మృతి బాధాకరం

-గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చందు నాయక్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వరద ఉధృతిలో కొట్టుకుపోయి మృతి చెందిన డాక్టర్ అశ్విని మృతి చాలా బాధాకరమని గిరి జన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు చందు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బెంగళూరు నగరంలోని ఇక్రిశాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తూ తన సోదరుడి నిశ్చితార్థం నిమిత్తం ఖమ్మం జిల్లా కారేపల్లి, గంగారం తండాకు వచ్చి కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణంలో కారులో తన తండ్రి నునావత్ మోతిలాల్ తో కలిసి వెళ్తుండగా ఆకస్మిక వరదల వల్ల ఆమె ప్రయాణిస్తున్న కారు వరదలో కొట్టుకుపోవడంతో ఆమెతోపాటు ఆమె తండ్రి మృత్యువాత పడ్డారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గిరిజన సేవా సంఘంతో పాటు గిరిజన విద్యార్థి సంఘం గిరిజన ఉద్యోగులసంఘంనాయకులుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పలు పనులకు శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే శ్రీ కె ఆర్ నాగరాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 02

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షానికి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాళాలు సరిగా లేక ఇళ్లల్లోకి నీరు చేరడంతో నేడు ఆ ప్రాంతాలను పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా గ్రామస్తులతో చర్చించి అధికారులతో మాట్లాడి త్వరితన పనులు పూర్తి చేపిస్తా చేపిస్తానని హామీ ఇచ్చిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజుఅనంతరం గ్రామ గ్రంథాలయం పల్లె ప్రకృతి వనం మీదిగా వెళ్లే కాలువ వెడల్పు చేసి ఎస్సి కాలనీలో నీళ్లు రాకుండా శాశ్వతంగా పరిష్కారం చేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఇల్లంద గ్రామ పెద్ద చెరువు తూము బుంగపడడంతో దాని పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులతో మాట్లాడి తూము తక్షణమే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు మహిళా నాయకులు ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను తక్షణమే అమలు చేయాలి



కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ డిమాండ్

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 02:

కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ మండల స్థాయిలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పించను దారులకు సకాలంలో పింఛన్లు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా 6 గ్యారంటీలను జాప్యం చేయకుండా వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గత రెండు రోజులుగా వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా చరబండ రాజు నగర్, కళ్యాణ్ నగర్, నవజీవన్ నగర్, సాయి నగర్ పలు బస్తులను అలర్ట్ చేయాల్సిన అవసరం ఉందని జోనల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. అందుకు వెంటనే సానుకూలంగా కమిషనర్ స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాలనగర్ మండల కమిటీ సభ్యులు పి.శంకర్, ఏ.విజయ, దామోదర్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరులో కొండచిలువ పట్టివేత

సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఆత్మకూరు పట్టణ సమీపంలోని రైతు రాము వ్యవసాయ పొలంలో భారీ కొండచిలువను పట్టుకున్నట్లు సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతు తన వ్యవసాయ పొలంలో ఉన్న బావిలో మేకలు పడకుండా బావి చుట్టూ వల కట్టాడు. వలను గమనించని కొండచిలువ బావి వైపు వెళ్లి వలలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉండగా సదరు రైతు 100 డయల్ కు సమాచారం ఇచ్చాడు. దీంతో వెంటనే వనపర్తి లో ఉన్న సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ ఆత్మకూరు సిఐ శివకుమార్ పర్యవేక్షణలో కొండచిలువను సురక్షితంగా వల నుంచి తప్పించి కాపాడాడు. ఈ నేపథ్యంలో సిఐ శివకుమార్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా అడవిలో ఉన్న జంతువులకు రక్షణ కల్పిస్తుండడాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్ రెడ్డి సిబ్బంది తిరుపతిరెడ్డి బాలిశ్వర్ రెడ్డి బాలరాజు శ్రీహరి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి హామీ

ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ : 02



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు ఫోన్ లో మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించిన సీఎం.. వరదల వల్ల వాటిల్లిన నష్టాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు అవసరమైన తక్షణ సాయం చేస్తామని, వరద సహాయక చర్యల్లో సహకారం అందిస్తామని అమిత్ షా గారు హామీ ఇచ్చారు.భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు రాష్ట్ర స్థాయి అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో నేరుగా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## జాతీయస్థాయిలో ఉద్యాన కళాశాల విద్యార్థి ప్రతిభ

-కాంస్య పతకం అందుకున్న నరేష్

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



మోజర్ల ఉద్యాన కళాశాలకు చెందిన నరేష్ అనే విద్యార్థి సౌత్ జోన్ టార్గెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం అందుకున్నాడని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. తమ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న నరేష్ కడప జిల్లాలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ టార్గెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికై ఆడిన క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ అతన్ని ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడలకు సైతం సమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వర్సిటీ డీల్ డాక్టర్ మర్రి రాజశేఖర్, ప్రొఫెసర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షానికి ఇండ్లు కూలిన వారికి తక్షణ సాయం అందించాలి



## రామ్ ఎల్లమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి

ముల్కలకాల్వ, సెప్టెంబర్ 02 (నేటి ఫోకస్ న్యూస్)

మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వ గ్రామం మాజీ సర్పంచ్ రామ్ ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందిన వార్త తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి వారితో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చామర్తి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సకినాల హరిప్రసాద్, ఆర్ఎస్ఎస్ గ్రామ కన్వీనర్ హన్ను భాయ్, నాయకులు గంగుల బిక్షం, కంపసాటి వెంకన్న, గుండెబోయిన జానకి రాములు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్సులు రద్దు

ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2:

తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులను రద్దు చేయాలని అధికారులు నిర్ణయించారు. నిన్న రాత్రి వరకు 877 బస్సులను తెలంగాణ ఆర్టీసీ రద్దు చేసింది. ఈరోజు(సోమవారం) ఉదయం నుంచి 570 బస్సుల ను రద్దు చేశారు. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ , మహబూబ్‌బాద్ వైపుగా వెళ్ళే రోడ్లన్నీ జలమయం అవ్వడంతో బస్సు రూట్‌లన్ను పూర్తిగా బంద్ చేశారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత మళ్ళీ బస్సులను నడుపు తామని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారిమళ్లించారు. ఖమ్మం జిల్లాకు యధావిధిగా బస్సులను ఆర్టీసీ నడుపుతోంది.

**నేడు కూడా అతిభారీ వర్షాలు...**

మరోవైపు ఈరోజు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ ప్రకటించింది. బంగాళా ఖాతంలో అల్పపీడనంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రేపు కూడా మహారాష్ట్రలోని విదర్భలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వెస్ట్ మధ్య ప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ, గుజరాత్ అస్సాం మేఘాలయలో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ , గుజరాత్, అస్సాం, మేఘాలయకు ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.

అటు రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు..

## పులిమామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట్ టౌన్ ) సెప్టెంబర్ :2

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డునందు గత రెండు రోజులుగా కురుస్తున్నటు వంటి భారీ వర్షాలకు ఇండ్లు కూలిన బాధిత కుటుంబాలను పులిమామిడి రాజు సందర్శించి వారిని పరామర్శిశించారు. వెంటనే మున్సిపల్ అధికారులైన %ఛూూ% భాస్కర్ సార్ ను, మున్సిపల్ సిబ్బందిని పిలిపించి వారికి తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి స్థానిక ఎమ్మార్వో శైలజా మేడం గారికి కూలిన ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులను బాదితులచేత ఇప్పించి, తక్షణమే వారికి ఆర్థిక సహాయం అందేట్లు చేయాలని వారిని కోరారు. తదుపరి కాలనీలోని వివిధ రకాల సమస్యలు డ్రైనేజీ సమస్యగాని, ఇండ్లు కురుస్తున్న వారి సమస్యలుగాని , మరియు బైపాస్ రోడ్డు పక్కన



గల మంచి నీటి వాటర్ పైప్ లైన్ పగలడంతో పైపు రిపేరుకు సంబంధించిన పనులను పరిశీలించడం జరిగింది. రానున్న రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నదువలన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాని ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో



వార్డు సభ్యులు ఫయాజ్, మాలె శ్రీనివాస్, చీలం సురేష్, నీలి వెంకటేశం, నల్ల మల్లేశం, ఫహీం, ఎన్నం లక్ష్మణ్, నరేష్ , నారాయణ, ఇలియాస్, అనిల్, నీలి శ్రీనివాస్, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, అఖిల్, సాయికిరణ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌ని ముట్టడించిన బీసీ సంక్షేమ సంఘం

నల్లగొండ, (నేటి ఫోకస్ న్యూస్) సెప్టెంబర్ 02

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో మరియు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి విధంగా వెంటనే సమగ్ర బీసీల కులగణన చేపట్టాలని బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్ కూడా కేటాయించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా కానీ ఇప్పటి వరకు కులగణన గురించి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపట్టలేదు రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపినచొ ప్రభుత్వం బీసీల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున తెలంగాణ ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన ప్రారంభించి స్థానిక సంస్థల



ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జాతి జన గణన లో బీసీ కులగలను చేపట్టాల అని బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు కోశాధికారి నల్ల సోమన్న, సీనియర్ ఉపాధ్యక్షులు కేశబోయిన శంకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కాశయ్య గౌడ్, పసుపులేటి సీతారాములు, కోటప్ప యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సొల్లేటి రమేష్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మధు యాదవ్, కార్యదర్శి జె. ఆదినారాయణ, శంకర్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, చాగంటి రాములు, మహిళా బీసీ నాయకురాలు రోజు,గీత, బంటు కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : మోమిన్ పేట సి ఐ నవీన్ కుమార్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) సెప్టెంబర్ :2



వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలము గుడుపల్లి గ్రామములో . శ్రావణమాసం ముగింపు సందర్భంగా చివరి సోమ వారం కావడంతో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలోని గుడుపల్లి రామేశ్వరం దేవస్థానంలో వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో గుండము లో భక్తులు స్నానం చేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా మోమిన్ పేట పోలీసు వారు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినారు. మోమీన్ పేట సి.ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు పడటం వలన చెరువులు, వాగులు, వంకలు, పొంగి పొందుతూ ఉండటం వలన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నీటి గుండముల దగ్గరికి వెళ్ళేటప్పుడు వారి పిల్లలను వృద్ధులను అతి జాగ్రత్తగా అదేవిధంగా వెహికల్స్ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు చూసుకోవాలని అతి ముఖ్యమైన విషయము వెహికల్స్ నడిపేవారు చిన్నదైనా పెద్దదైనా అది జాగ్రత్తగా నెమ్మదిగా వెళ్లాలని ప్రజలందరికీ తెలియపరిచారు. అదేవిధంగా వచ్చేటటువంటి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ప్రతి ఒక్కరిపై నిగా పెట్టాలని బందోబస్తుకు తగు సూచనలిస్తూ పర్యవేక్షించినారు. ఇందులో మోమీన్ పేట ఎస్ ఐ అరవింద్, మర్పల్లి ఎస్సై సురేష్, ఏఎస్ఐలు, మహిళా పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ బందోబస్తు చేసినారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి : నాగలిగిద్ద ఎస్సై సాయిలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) సెప్టెంబర్ : 2

నారాయణఖేడ్ నాగలిగిద్ద మండల వ్యాప్తంగా ఎడతెరిపి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని డ్యాములు, చెరువులు, వాగులు, వంకలు, నిండుకుండలా గంట



గంటకు నిరు పెరుగుతూ ఉండడం వలన ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగలిగిద్ద ఎస్సై బి. సాయిలు అన్నారు. ఆయన స్థానిక స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ అత్యవసరము అయితే బయటకు రావాలన్నారు. దీంతోపాటు శిథిల అవస్థలో ఉన్న ఇండ్లలో ఉండవద్దని ఆయన సూచించారు.

# నియంత పాలనకు చరమగీతం

**-నిబంధనల ప్రకారమే నడుచుకుందాం.**

**-వర్షాలకు వరదలు వచ్చి ప్రజలు అల్లాడుతుంటే పూలు జల్లి పూజలు చేసే నైజం మనది కాదు**

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి నియోజకవర్గంలో ప్రజలు నియంత పాలనకు చరమగీతం పాడారని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం మర్రికుంట చెరువులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి తన అనుచర గణంతో వెళ్లి చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలకు వరదలు వచ్చి ప్రజలు అల్లాడుతుంటే గంగమ్మ తల్లికి పూలు చల్లి ప్రత్యేక పూజలు చేయడం తమ నైజం కాదని నిరంజన్ రెడ్డిని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సందించారు. చెరువుల ఏర్పాటు వరద కాలువల ఏర్పాటుతోపాటు ప్రభుత్వ ప్రైవేటుపరమైన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నిబంధనలు తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవగాహన ఆలోచన లేకుండా అభివృద్ధి పేరుతో మర్రికుంట చెరువు అభివృద్ధి పేరుతో అందిన కాడికి దోచుకుని వదిలేయడంతో చెరువు నిండి వరద నీరు కాలనీలలోకి చేరుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లలోకి నీరు రాకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కట్టను పెంచి అలుగు తవ్వేశారని ప్రస్తుతం కురిసే ఎడతెరిపిలేని వర్షాలకు వచ్చిన వరద నీళ్లకు చెరువు అలుగు పారి ఇళ్లలోకి చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. అకాల వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురైనచోట కాంగ్రెస్ కార్యకర్తలు సాయపడాలని కోరారు.



## వనపర్తి జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

**-నెల రోజులపాటు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులకు అవకాశం లేదు**

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో నెల రోజులపాటు (సెప్టెంబర్ 1 నుంచి 30) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇతర సామాజిక వర్గాలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కోరారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.



## శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదశివపేట్ టౌన్ ) సెప్టెంబర్ :2

సదాశివపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలో శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థులమిత్ర బృందం (1983-1984) %రాజ% వారు నిర్వహించిన మహాశివుని ప్రత్యేక పూజలో కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. పులి మామిడి రాజు మాట్లాడుతూ ఈ ఆలయం చాలా పురాతనమైనదని , ఈ ఆలయాన్ని మిత్రులందరూ కలిసి దినదినాభివృద్ధి చేస్తున్నందుకు గాను వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తదుపరి భక్తులందరికి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తుమ్మలపల్లి పృథ్వీరాజ్, కనిగిరి శంకర్, గంట శివయ్య, జి. రాజు, పి. వీరేశం, తోట చంద్రశేఖర్, సి. అరవింద్, శ్రీనివాస్ రెడ్డి, సంగమేశ్వర్, శ్రీశైలం, శంకరప్ప, పి. ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రామన్న, అఖిల్, మునిపల్లి రమేష్ , సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ప్రతినిధి, ఖాజా సయ్యద్, సెప్టెంబర్ 02:

వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(%టిూఎూ%)ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఆసక్తి, అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందాలని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్, సహాయ కో ఆర్డినేటర్లు ఉమ్మడి సైదిరెడ్డి, మాలోత్ దశరథ్ నాయక్ లు తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని వెంటనే అడ్మిషన్లు తీసుకొని కోర్సులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డు షీట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో సమర్పించాలని, ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో (%ఎవఎశీ%), టీసీ, కులధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటో తో అడ్మిషన్లు పొందవచ్చుని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని లేదా 9849573645, 8555917912 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## అందుబాటులో లేని వైద్యుల సస్పెండ్



పాలకుర్తి, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 02

జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందికి గురికాకుండా వైద్యులు తమదైన శైలిలో వారికి పలు సూచనలు ఇచ్చే విధంగా అందరూ పనిచేయాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా... ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో లేని వైద్యులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిఎంహెచ్ఓ రవీందర్కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హాస్పిటల్ ని తనిఖీ చేసి రిజిస్టర్లు, హాస్పటలోని రోగుల బాగోగులు కలెక్టర్ తెలుసుకున్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరపురాని మహానేతగా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అపర భగీరథుడని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్సులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 104 వైద్య సేవలు, మహిళలకు పావలా వడ్డీ, గ్రామీణ ఉపాధి, రాజీవ్ గృహకల్ప కింద ఇళ్ల స్థలాల పంపిణీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నేత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ ఆ అధికారి అంటే హడల్..

(మొదటిపేజీ తరువాయి..)

స్తున్నారు. ఈ క్రమంలోనే రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం నిల్వలు లేవని తెలుసుకున్న జిల్లాకు చెందిన ఓ అధికారి అక్రమార్జనకు తెరలేపారు. ఎవరైనా అడిగినంత ముట్టజెప్పకుంటే పాత్రికేయులు తనపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ధాన్యం నిల్వల సమాచారాన్ని అడుగుతున్నారని సాకుగా చూపి వసూళ్లకు బరితెగించారు. ఈ నేపథ్యంలోనే ఒకటి కాదు రెండు కాదు ఇప్పటివరకు అరకోటి వరకు అనధికారికంగా ముడుపులు ముట్టజెప్పినా మాపై వేధింపులు ఆపడం లేదని మా నిస్సహాయతను ఆసరాగా చేసుకుని లక్షల్లో డిమాండ్ చేస్తుండడంతో ఆ అధికారి పేరు వింటేనే రైస్ మిల్లర్లకు వణుకు పుడుతోందని కొందరు ఆరోపిస్తున్నారు. ఈ ఉదంతం రోజురోజుకు తీవ్రమవుతుండడంతో తమ కొద్దిపాటి పొరపాటు వల్ల ఆ అధికారికి లక్షలు ముట్టజెప్పినా మనశ్శాంతి లేదని ఇటీవల కొందరు రైస్ మిల్లర్లు ఎమ్మెల్యే మేఘారెడ్డిని ప్రత్యేకంగా కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### అక్రమార్చనకు ఆర్.ఆర్ యాక్ట్ ఆయుధం

రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం ఉన్నదీ లేనిదీ పక్కకు పెడితే ప్రభుత్వం విధించిన గడువులోగా అప్పగించకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ ను ప్రయోగించి రైస్ మిల్లర్ల ఆస్తులు, ఇతర విలువైన వస్తువులు జప్తు చేసుకోవచ్చు. కానీ ఆ అధికారి మాత్రం రైస్ మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ అడిగినంత ముడుపులు ఇచ్చిన వారి జోలికి వెళ్లకుండా దారికి రాని వారి మిల్లులను టార్గెట్ గా చేసుకొని రెవెన్యూ రికవరీ యాక్ట్ ను ప్రయోగిస్తున్నట్లు రైస్ మిల్లర్లు అంతర్గత సమావేశాల్లో వాపోతున్నారు. రాష్ట్రంలో, పొరుగు జిల్లాల్లో ఎక్కడా ఇప్పటివరకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ను ప్రయోగించలేదని ఆ అధికారి అవినీతి దాహానికి వనపర్తి జిల్లాలో ప్రయోగిస్తున్నాడని లోలోపల మదన పడుతున్నారు. యాక్ట్ పేరుతో రైస్ మిల్లులు, ఇండ్లలోకి జొరబడి తమను, తమ కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తూ తమ గౌరవాన్ని బజారుకీడుస్తూ అప్రతిష్ట పాలు చేస్తున్నాడని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే వారం రోజుల కిందట రైస్ మిల్లర్లు నేరుగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలును వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఆందోళనకు దిగడం తెలిసిందే.

### అసలు ఆ అధికారి ఎవరు.?

చేయి తడుపు అక్రమానికి తెర లేపు అనే రీతిలో వ్యవహరిస్తున్న ఆ అధికారి ఎవరనేది వనపర్తిలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఇంతకు ఆ అధికారి ఏ శాఖకు చెందిన వారో, పై స్థాయి అధికారినా, కిందిస్థాయి అధికారి నా లేక ఇతర శాఖల అధికారులతో కుమ్మక్కై తెర వెనక ఉండి నడిపిస్తున్నారా..? అసలు హడలెత్తిస్తున్న అధికారి ఎవరనేది మాత్రం మిల్లర్లకు తెలిసినా బయటి ప్రపంచానికి మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగా సదరు అధికారి వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, లక్షలు ముట్టజెప్పినా చర్యలు మాత్రం ఎక్కడా లేని విధంగా తీసుకుంటున్నాడని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో సదరు అధికారి తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడే అధికారులు ఇక్కడ పనిచేయాల్సిన అవసరం లేదని నిజా నిజాలు తెలుసుకొని అలాంటి అధికారులను ఇక్కడి నుంచి తప్పిస్తానని వారితో చెప్పినట్లు తెలిసింది.

# శ్రీశైలం డ్యాం పది గేట్లు ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి..)

రోడ్డుపై ఇరిగిపడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం తలెత్తింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. శ్రీశైలం డ్యాం 10 గేట్ల ద్వారా వరద నీటిని నాగార్జునసాగర్ కు తరలిస్తున్నారు. డ్యాం పరిమితి స్థాయి 885 ఫీట్లు ఉండగా ప్రస్తుతం 884.10 పీట్లు నీరు వచ్చి చేరుతుండడంతో వరద నీటిని ఎప్పటికప్పుడు దిగువ ప్రాంతానికి తరలిస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యాం నీటి నిలువ 210.5133 టీఎంసీలు స్టోరేజీ ఉందని అధికారులు తెలుపుతున్నారు. జూరాల, స్పిల్ వే నుండి 3,01,320 క్యూసెక్కులు, సుంకేసుల 4479 క్యూసెక్కులు, హంద్రీనా ప్రాజెక్టుల నుండి 0 క్యూసెక్కుల నీరు వస్తుండడం పట్ల మొత్తం 3,25,284 క్యూసెక్కులు వచ్చి చేరుతుందని డ్యాం అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైట్ పంప్ హౌస్ కు 29903 క్యూసెక్కులు, తెలంగాణ లెఫ్ట్ హౌస్ పంప్ హౌస్ కు 37,882 క్యూసెక్కులు, స్పిల్వే నుండి 4,71,730 క్యూసెక్కులు, మొత్తం 3,25,284 క్యూసెక్కుల ఇన్ఫ్లో డ్యామ్ సైట్‌కు ద్వారా వెళుతుందన్నారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యాం కుండ జలాశయంలా మారడంతో 10 గేట్లు ఎత్తివేసి.. నీటిని నాగార్జునసాగర్ కు తరలిస్తున్నమని అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడం పట్ల వరద నీరు మరింత వచ్చి చేరుతుండడంతో సంబంధిత డ్యాం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతూ నీటి స్థాయిని గమనిస్తూ డ్యాం గేట్ల ద్వారా నీటిని తరలిస్తున్నారు.

**శ్రీశైలం డ్యాం ప్రధాన మలుపుల ఘాట్ రోడ్లలో కొండ చరియలు ఇరిగి పడుతున్న దృశ్యం.. జెసిపి యంత్రాలతో కొండ చరియలను పక్కకు తొలగిస్తున్న వైనం**

రెండు మూడు రోజుల నుండి నల్లమల్ల అడవి ప్రాంతంలో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలలు పడుతుండడం పట్ల శ్రీశైలం – హైదరాబాద్ డ్యాం ఘాటు మలుపుల వద్ద కొండ చరియలు రోడ్డుపై విరిగిపడడం జరిగింది. ప్రధాన రోడ్డు మార్గం వెంట కొండ చరియలు... గులుక రాళ్లు, మట్టి పడడం వల్ల భారీ ట్రాఫిక్ జామ్ కావడం జరిగింది. డ్యాం అందాలను వీక్షించేందుకు హైదరాబాద్ నుండి వందలాదిగా వాహనాలు రావడంతో భారీ ట్రాఫిక్ జామ్ తలెత్తింది. వాహనదారులు దేవస్థానానికి చేరుకోవడానికి గంటల సమయం పట్టింది. అనేక ఇబ్బందులు పడుతూ... లేస్తూ శ్రీశైలం దేవస్థానానికి చేరుకుంటున్నారు. ప్రధాన రహదారి ఘాటు మలుపులలో రోడ్డు మార్గం అంచున పెద్ద పెద్ద గొయ్యిల ఏర్పడుతున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటుగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపై ఎలాంటి అంతరాయం తలెత్తకుండా ఆర్ అండ్ బి అధికారులు చేయవలసిన పనులను... ఎస్ఎల్బీసీ కి సంబంధించిన అధికారుల ప్రత్యేక చొరవ వల్ల మలుపులపై విరిగిపడ్డ కొండ చరియలను తొలగిస్తూన్నారు. ఇప్పటికైనా రోడ్డుకు సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డుపై విరిగిపడ్డ కొండ చరియలను తొలగిస్తూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు. శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేయడంతో పర్యాటకులు, భక్తులు, ప్రకృతిని అందాలను వీక్షించేందుకు, ఆస్వాదించే%శీ%దుకు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో డ్యామ్ అందాలను తిలకించేందుకు బారులు తీరుతున్నారు.







# వరద సమయంలో బురద రాజకీయం వద్దు

సూర్యాపేట, సెప్టెంబర్ 02 (నేటి ఫోకస్ న్యూస్)

రాష్ట్రాన్ని వరదలు, వానలు ముంచెత్తిన సమయంలో కొందరు బురద రాజకీయాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. సోమవారం ఆయన ఖమ్మం వెళుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సూర్యాపేటలో జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టం పైన ముఖ్యమంత్రి ఆరా తీసారు. సూర్యాపేట జిల్లా లో 30 సెంటిమీటర్ల అతి భారీ వర్షం పడిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. ప్రభుత్వం నిరంతరం మంత్రులు, ప్రజా ప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరాము అన్నారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5లక్షల పరిహారం ప్రకటించారు. పశువులు చనిపోతే 50వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి పదివేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు, సూర్యాపేట కలెక్టర్ కు తక్షణ సాయంగా ఐదు కోట్లు ఇస్తామన్నారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్ల నిర్ణయాధికారం. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు.



# వైయస్సార్ సేవలు మరువలేనివి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 02

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు సోమవారం వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మండు టెండలను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మాటతప్పని మడమ తిప్పని నేతగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం రచ్చబండ కార్యక్రమానికి వెళ్లి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు దివంగత వైయస్సార్ అని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, బిజ్జాల అనిల్, కాందాడి అచ్చిరెడ్డి, దారావత్ సోమన్న, నరుకుటి గజానంద్, మోత్కుపల్లి రవీంద్ర చారి పాల్గొన్నారు.

